జైశ్రీమన్నారాయణ

శ్రీమతే నారాయణాయనమః

శ్రీమతే రామానుజాయనమః

# అష్టలక్ష్మీ దేవాలయము

(ర.నెం. 528/2011)

(కంచి కామకోటి పీఠమువారి ఆధ్వర్యములో)

వాసవి కాలని, హైదరాబాద్-102, ఫోన్: 040-24030888, 8297558888

# 30 (త్రింశత్) ఇష్టి సహిత బ్రహ్మోత్సవములు

## తేది.18-04-2026 శనివారము నుండి తేది.24-04-2026 శుక్రవారము వరకు







మహాలక్ష్మి సంతానలక్ష్మి గజలక్ష్మి ధనలక్ష్మి ధాన్యలక్ష్మి విజయలక్ష్మి ఐశ్వర్యలక్ష్మి వీరలక్ష్మి



## శ్లో: సమస్త జననీం వందే చైతన్యస్తన్యదాయినీమ్ । శ్రేయసీం శ్రీనివాసస్య కరుణామివ రూపిణీమ్ ॥

ఈ సమస్త జగత్తుకు కారణభూతుడైన పరమాత్మ ఐదు స్థానాల్లో వేంచేసి ఉంటాడు అని చెప్తోంది, మన ధర్మ శాస్త్రములు. అందులో మొదటిది పర అనగా పరవాసుదేవునిగా పరమపదంలో స్వామిఉండే స్థానము. వ్యూహము అనగా వ్యూహవాసుదేవునిగా పాలసముద్రంలో పవళించి ఉండే రెండవ స్థానము. మూడవది విభవ, అనగా మత్స్య, కూర్మ, మొదలగుఅవతారములు. నాలుగవది అంతర్యామి, అనగా జీవులందరి హృదయాల్లో వేంచేసి ఉండే స్థానము. ఐదవది అర్చావతారము. అనగా విగ్రహరూపంగా ఆలయాల్లో, మనఇళ్లలో ఉండే స్థానం. పైన చెప్పిన నాలుగు స్థానాలకన్నా మనకు అత్యంత చేరువలో ఉండే స్థానము. అలాగే మనం ప్రీతిగా సమర్పించే సేవలు స్వీకరించేది అర్చావతారములో ఉండే స్వామి మాత్రమే. ఆ అర్చావతారాలు, స్వామి తనంత తాముగా అవతరించినవి. కొన్ని (ఉదా: శ్రీరంగం, తిరుపతి మొ॥నవి) ఋషి ప్రతిష్ఠలను కొన్ని, ఆగమశాస్త్రాన్ని అనుసరించి మనం ప్రతిష్ఠ చేసిన ఆలయాలు కొన్ని. ఇలా ఎవరు ప్రతిష్ఠ చేసినా స్వామి ఎప్పడైతే అర్చారూపంగా వేంచేసి వచ్చిన రోజు ఉంటుందో ఆనాటి నక్షత్రాన్ని లేదా తిథిని లెక్కవేసుకొని ఆచరించే ఆరాధనలనే మహోత్సవములు లేదా బ్రహ్మోత్సవములు అని అంటారు."**ఉత్సూతే హర్షమితి చ తస్మాదేశ మహోత్సవ:**" అని చెప్తోంది ఆగమశాస్త్రం. అంటే అమితమైన ఆనందాన్ని మనకు లభింప చేసేదే ఉత్సవము అని అర్థము. "నను పాలింపగ నడచీ వచ్చితివా" అని అన్నట్లు, మన భాగ్య విశేషంచేత స్వామి మనఆరాధ్య దైవంగా వెలుగొందుతూ ఉండటం మన అదృష్టం. పరమపూజ్యులైన పరమహంస పరివ్రాజకాచార్యులు శ్రీ శ్రీ శ్రీ జయేంద్ర సరస్వతి స్వామి, శ్రీ శ్రీ శ్రీ విజయేంద్ర సరస్వతిస్వామి మరియు శ్రీపద్మవిభూషిత శ్రీ శ్రీ శ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయరుస్వామి వారి కరకమలములతో అష్టలక్ష్మీ సమేత శ్రీమన్నారాయణస్వామివారిని ప్రతిష్ఠించి 30 సం॥ పూర్తి అవ్వడం ఎంతో సంతోషకరమైన విషయం. అప్పటి నుండి ఈ దేవాలయములో ఎన్నో వైభవోపేతమైన ఉత్సవములు జరుగుతూ భక్తులపాలిట కల్పతరువుగా విరాజిల్లు చున్నది. అష్టలక్ష్మీ సమేతుడై శ్రీమన్నారాయణస్వామి మన సాంసారిక తాపాన్ని పోగొట్టికోరిన కోర్కెలు వెనువెంటనే తీర్చే మహత్తరమైన సమయం, ఈ బ్రహ్మోత్సవాలు, వైశాఖ శుద్ధ పాడ్యమి నుండి వైశాఖ శుద్ధ అష్టమి వరకు, అనగా 18-04-2026 శనివారము నుండి 24-04-2026 శుక్రవారము వరకు బ్రహ్మోత్సవ సహిత ఇష్టిహవనము లను శ్రీపాంచరాత్ర దివ్యాగమోక్త ప్రకారముగా పాంచాహ్నిక దీక్షతో ఆలయ ప్రధానార్చకులు శ్రీమాన్ మరింగంటి లక్ష్మీనరసింహాచార్య స్వామి వారి ఆధ్వర్యంలో కన్నుల పండుగగా అంగరంగ వైభవంగా వాహనోత్సవములు, సంకీర్తనలు, కోలాటాలు, నృత్యాలు ఇలా ఎంతో వైభవముగా జరుగనున్నవి. కావున భక్తులందరూ ఈఉత్సవములో అన్వయించుకొని శ్రీఅష్టలక్ష్మీ సమేత శ్రీమన్నారాయణస్వామి వారి అనుగ్రహమును పొంది, తరించగలరు.

## నిత్య కార్యక్రమాలు

**వైశాఖ శుద్ధ పాడ్యమి 18-04-2026 శనివారము నుండి**
**వైశాఖ శుద్ధ అష్టమి 24-04-2026 శుక్రవారము వరకు.**

ఉ॥ గం.5:00ల నుండి మ॥గం.1:00ల వరకు
సా॥గం.5:00ల నుండి రా॥గం.9:30ని॥ల వరకు

సుప్రభాతసేవ, పంచాంగశ్రవణం. అనంతరం ప్రాత:రారాధన, గోష్ఠి అనంతరం ప్రధాన యాగశాలయందు మరియు ఇష్టియాగశాల యందు శాంతి పాఠము,ద్వార తోరణపూజ, ధ్వజ కుంభారాధన, మూలమంత్ర హోమములు, ఉత్సవమూర్తులకు తిరుమంజనం, వాహనసేవ, బలిహరణ, నివేదన, హారతి, మంత్రపుష్పం, శాత్తుముఱై, తీర్థప్రసాద గోష్ఠి.

సా॥ శ్రీవిష్ణుసహస్రనామ స్తోత్రపారాయణం, మూలమంత్రహోమము, బలిహరణ, వాహనసేవ, హారతి, మంత్రపుష్పం, తీర్థప్రసాద గోష్ఠి.

**తేది.18-04-2026**
**శనివారము**
**వైశాఖ శుద్ధ పాడ్యమి**

ఉ॥గం.9:00లకు ఉత్సవారంభ స్నపనము తదనంతరం మంగళాశాసనం, తీర్థప్రసాద వినియోగము.
సా॥గం.5:00లకు శ్రీవిష్ణు సహస్రనామస్తోత్ర పారాయణ, విష్వక్సేనారాధన, పుణ్యాహవాచనము, రక్షాబంధనము, ఋత్విక్‌వరణ, మృత్సంగ్రహణ, అంకురారోపణ, ధ్వజపట అధివాసము, వైనతేయప్రతిష్ఠ, సా॥గం.7:00లకు **తిరుచ్చిపల్లకిసేవ,** మంగళాశాసనము, తీర్థప్రసాద గోష్ఠి.



**తేది.19-04-2026**
**ఆదివారము**
**వైశాఖ శుద్ధ విదియ**

ఉ॥గం.5:00లకు సుప్రభాత సేవ, బాలభోగ మంగళాశాసనం, తీర్థ ప్రసాదగోష్ఠి, ఇష్టియాగశాలలో ఉ॥గం.9:00లకు **శ్రీలక్ష్మీనారాయణ ఇష్టిహవనము,** ప్రధాన యాగశాలలో మూర్తి కుంభస్థాపన, చతుస్థానార్చన, అగ్నిప్రతిష్ఠ, మూలమంత్ర హవనము, నిత్య పూర్ణాహుతి, ధ్వజారోహణ (సంతానము లేని వారికి ప్రత్యేక ప్రసాదము ఇవ్వబడును) బలిహరణ,
ఉ॥గం.10:00లకు **శేషవాహన సేవ** ఇష్టి యాగశాలలో పూర్ణాహుతి, మంగళాశాసనము, తీర్థప్రసాదగోష్ఠి.
సా॥గం.5:00లకు శ్రీవిష్ణు సహస్రనామ స్తోత్రపారాయణ, ప్రధాన యాగశాలలో నిత్యహవనములు, నిత్యపూర్ణాహుతి, భేరీతాండవం, దేవతాహ్వానం సా॥గం.7:00లకు **హంసవాహనసేవ,** మంగళాశాసనము, తీర్థప్రసాదగోష్ఠి.



**తేది.20-04-2026**
**సోమవారము**
**వైశాఖ శుద్ధ తృతీయ**

ఉ॥గం.5:00లకు సుప్రభాత సేవ, బాలభోగమంగళాశాసనము,
ఉ॥గం.9:00లకు **నృసింహ ఇష్టి** యాగశాలలో ద్వారతోరణ ధ్వజ
కుంభారాధన, చతుస్థానార్చన, మూలమంత్ర హవనములు
ఉ॥గం.9:30లకు జలద్రోణ్యుత్సవము, వేద, వాయిద్యములతో
అభిషేకము, ఉ॥గం.10:00లకు **సూర్యప్రభ వాహనసేవ,**
యాగశాలలో నిత్యపూర్ణాహుతి, మ॥గం.12:00లకు ఇష్టియాగశాలలో
పూర్ణాహుతి, తీర్థప్రసాద గోష్టి.
సా॥గం.5:00లకు శ్రీవిష్ణు సహస్రనామస్తోత్రపారాయణ, యాగశాలలో
సా॥గం.5:30ని॥లకు నిత్యహవనములు, చతుస్థానార్చన, నిత్యపూర్ణాహుతి,
రాత్రి గం.7:00లకు **గజవాహనసేవ** మరియు **చంద్రప్రభ వాహనసేవ,**
రాత్రి గం.8:00లకు **ఎదురుకోలు ఉత్సవం**
మంగళాశాసనము,తీర్థప్రసాద గోష్టి.



**తేది.21-04-2026**
**మంగళవారము**
**వైశాఖ శుద్ధ చతుర్థి**

ఉ॥గం.5:00లకు సుప్రభాత సేవ, బాలభోగ మంగళాశాసనము,
తీర్థప్రసాద గోష్టి
ఉ॥గం.9:00లకు **హయగ్రీవ ఇష్టి** ఉ॥గం.9:30లకు నిశాచూర్ణోత్సవము
(పసుపు కొట్టుట) ఉత్సవమూర్తులకు అభిషేకము.
ఉ॥గం.10:00లకు **హనుమత్ వాహనసేవ** ఉ॥గం.11:00లకు
శ్రీశంకర భగవత్పాదుల జయంతి సందర్భంగా అర్చన అనంతరం
నిత్యపూర్ణాహుతి, మ॥గం.12:00లకు ఇష్టి యాగశాలలో పూర్ణాహుతి,
మంగళాశాసనము, తీర్థప్రసాద వినియోగము.
సా॥గం.5:00లకు శ్రీవిష్ణు సహస్రనామస్తోత్ర పారాయణ,యాగశాలలో
నిత్యహోమాలు, సా॥గం.7:00లకు **గరుడవాహనసేవ**
**శ్రీలక్ష్మీనారాయణ కళ్యాణమహోత్సవము,** దోపోత్సవము, **అశ్వవాహనసేవ.**



**తేది.22-04-2026**
**బుధవారము**
**వైశాఖ శుద్ధ పంచమి**
**తత్కాల షష్ఠి**

ఉ॥గం.5:00లకు సుప్రభాత సేవ, బాలభోగ మంగళాశాసనము,తీర్థప్రసాద గోష్టి
ఉ॥గం.9:00లకు **వరాహ ఇష్టి,** యాగశాలలో మూలమంత్ర హవనములు,
చతుస్థానార్చన. ఉ॥గం.10:00లకు **సింహవాహన** సేవ అనంతరం
ఉ॥గం.11:00లకుయాగశాలలో నిత్య పూర్ణాహుతి అనంతరం
మ॥గం.12:00లకు ఇష్టియాగశాలలో పూర్ణాహుతి,
భగవత్ రామానుజాచార్య జయంతి సందర్భంగా అర్చన, తనియ విన్నపము
చందన గోష్టి, బలిహరణ, మంగళాశాసనము, తీర్థప్రసాద వినియోగము
సా॥గం.5:00లకు శ్రీవిష్ణు సహస్రనామస్తోత్రపారాయణ, యాగశాలలో
చతుస్థానార్చన, నిత్యహోమము, పూర్ణాహుతి, బలిహరణ
సా॥గం.7:00లకు **రథోత్సవము,** రా॥గం.10:00లకు ప్రణయ కలహోత్సవము
మంగళాశాసనము, తీర్థప్రసాద వినియోగము.



**తేది.23-04-2026**
**గురువారము**
**వైశాఖ శుద్ధ సప్తమి**

ఉ॥గం.5:00లకు సుప్రభాత సేవ, బాల భోగ మంగళాశాసనము,
ఉ॥గం.9:00లకు **సుదర్శన ఇష్టి,**
ఉ॥గం.10:00లకు **కల్పవృక్షవాహనసేవ**
ఉ॥గం.10:30లకు ఇష్టి యాగశాలయందు పూర్ణాహుతి
ఉ॥గం.11:00లకు ప్రధాన యాగశాలలో బలిహరణము,
మహాపూర్ణాహుతి,చక్ర తీర్థోత్సవము
సా॥గం.5:00లకు శ్రీవిష్ణుసహస్రనామస్తోత్రపారాయణ,
**దేవతోద్వాసన,శ్రీపుష్పయాగం,** సప్తావరణ, ద్వాదశారాధన,
మంగళాశాసనము, తీర్థప్రసాద గోష్టి



**తేది.24-04-2026**
**శుక్రవారము**
**వైశాఖ శుద్ధ అష్టమి**

ఉ॥గం.7:00లకుఅష్టోత్తర కలశాభిషేకము, అలంకరణ, నివేదన,
శాత్తుమురై, తీర్థప్రసాద గోష్టి, ఋత్విక్ సన్మానము,
యాజమాన్యానికి ఆశీర్వచనము.
సా॥గం.7:00లకు **చిన్న రథోత్సవము,** మహారాజపోషకులకు,
ఉత్సవ కమిటీకి, యాజమాన్యానికి, కార్యకర్తలకు
ప్రవచన మండపములో కమిటీ ద్వారా సన్మాన కార్యక్రమము.





## సర్వదారిద్ర్య శమనానికి

**19-04-2026, ఆదివారము**

### శ్రీలక్ష్మీనారాయణేష్టి

ఉ॥ గం.9:00లకు

దారిద్ర్యం అనేది అతి భయంకరమైన శాపం! దారిద్ర్యంనుండే అన్ని అశాంతులు పుడుతున్నాయి. వాటినుండే అన్ని అలజడులు మొదలవుతున్నాయి. ఈ చక్రం నుండి విడివడాలంటే ఏమి చేయాలి? ఈ దారిద్ర్యం అంతమైతే తప్ప లోకం స్థిమితంగా ఉండదు. అందుకే లోక కళ్యాణం కోసం బ్రహ్మ అడిగిన ప్రశ్న.. శ్లో॥ సర్వ దారిద్ర్య శమనం ఇష్టిమేకం సవిస్తరమ్। తద్విధానాదికం బ్రూహి లోక కళ్యాణ హేతవే॥ అని ఈ ప్రశ్నకు పరమకారుణికుడైన పరమాత్మ ఉపదేశించిన విధానమే

"లక్ష్మీనారాయణేష్టి"

శ్లో॥ యత్కృత్వాతు నరా భూమౌ లభన్తే సర్వ సంపదః!
దారిద్ర్య భయనిర్ముక్తాః మోదన్తే దివిజైస్సమమ్॥
సర్వ సౌభాగ్య భోగాదీన్ మహావైభవసంచయాన్!
ప్రాప్నువన్తిచతే శీఘ్రం అనేనైవ హికర్మణా॥



## గ్రహపీడా, అనారోగ్య నివారణకు

**20-04-2026, సోమవారము**

### శ్రీనృసింహేష్టి

ఉ॥ గం.9:00లకు

శ్లో॥ ఉగ్రం వీరం మహావిష్ణుం। జ్వలంతం సర్వతోముఖం। నృసింహం భీషణం భద్రం మృత్యుమృత్యుం నమామ్యహమ్॥

మానవులు అందరూ గ్రహాలు పీడిస్తున్నాయని గాలి ఆవహించిందని ఏదో ప్రయోగం చేసారని, శారీరక పీడతోనో మనః పీడతోనో బాధలు పడుతుంటారు. ఆ పీడలనుండి తమను విడిపించుకోవటానికి, ఆ బాధలను వదిలించుకోవటానికి ఏదో దేవతను ఆశ్రయిస్తుంటారు. కానీ అనేక శాంతులు, అనేక ఉపశమనాలు అవసరంలేదు. పరమాత్మను గుర్తించక తమ కోరికలు తీరడమే ప్రధానంగా జీవించేవారు, వైదిక కర్మలనూ దానికే ఆచరించేవారంతా ఈ సమాజంలో దుష్టగ్రహాలే వారినిదుష్టరూపాలుగా మారుస్తాయి. వారు మనుష్యులను ఆవహించి అనేక దైహిక బాధలను, మనఃపీడలను కలిగిస్తూ ఉంటారు. ఆ దుష్ట శక్తులు తొలగించాలన్నా తత్పీడితులు వాటి బారినుండి బయటపడాలన్నా ఆచరించదగిన ఉత్తమ ప్రక్రియ " నృసింహేష్టి " శ్రీ నృసింహదేవుని కృపా కటాక్షాల వల్ల ఇహంలో మహా భోగ భాగ్యాలను అనుభవించి దీర్ఘాయుష్మంతులై, పరంలో స్వామి సన్నిధానాన్ని పొందుతారు.



## ఉన్నత విద్యాప్రాప్తికి

**21-04-2026, మంగళవారము**

### శ్రీహయగ్రీవేష్టి

ఉ॥ గం.9:00లకు

" విద్య లేనివాడు వింత పశువు " " విద్య " అంటే కేవలం అక్షరాలు రావడంకాదు. ఎదురైన సమస్యను గుర్తించడం, భయపడకుండా ఎదుర్కోవడం, తెలివిగ పరిష్కరించుకోవడం. ధైర్యంతో ముందుకు సాగగలగడం, వీటిని కలిగించే తెలివినే "విద్య"అంటారు. విద్యార్థులకు, గృహస్థులకు, వ్యాపారులకూ.. వీరికి వారికని తేడాలేదు. అన్ని రంగాలలోని వారికి, అన్నిస్థాయిలలోని వారికి మంచి విద్య అవసరమే. దానిని అనుగ్రహించే"ఇష్టి" యే హయగ్రీవేష్టి.

శ్రీహయగ్రీవ ధ్యానము:
జ్ఞానానందమయం దేవం నిర్మలస్ఫటికాకృతిమ్!
ఆధారం సర్వవిద్యానాం హయగ్రీవ ముపాస్మహే!!
శ్రీహయగ్రీవ మంగళమ్:
సర్వవిద్యాస్వరూపాయ లక్ష్మీసంశ్లిష్టవక్షసే!
మధుపాసన లక్ష్యాయ హయగ్రీవాయ మంగళమ్!!



## కాలసర్ప దోషనివారణ కొరకు

**22-04-2026, బుధవారము**

### శ్రీవరాహేష్టి

ఉ॥ గం.9:00లకు

జగద్రక్షకుడు అయిన శ్రీమన్నారాయణుడి యొక్క దశావతారములలో ఒకొక్క అవతారము ఒకొక్క గ్రహమునకు అధిపతులు మన జాతక చక్రంలో అన్ని గ్రహములలో కల్లా అత్యంత బలమైన పాపగ్రహము రాహువుఈ రాహు గ్రహం మన జాతక చక్రంలో అనేక రకములైన ఇబ్బందులు కల్గించును. కాలసర్ప దోషంతో పాటు 72 రకములుగా రాహువు యొక్క స్పర్శ మన జాతకములో వుండును.

ఈరాహు గ్రహమునకు అధిపతి భూవరాహస్వామి ఈస్వామిని యజ్ఞ వరాహస్వామి అనికూడా వేదాలు చెప్పుచున్నవి. ఈ యజ్ఞ వరాహస్వామిని ఆరాధిస్తే భూ సంబంధమైన సమస్యలు జాతకంలో రాహుగ్రహ సంబంధమైన సమస్యలు పరిష్కారం అవుతాయి.ఈవరాహ యజ్ఞము ద్వారా సకలదోషములు తొలగించుకొని సుఖశాంతులు పొందవచ్చును.



శ్రీసుదర్శనమూర్తి

## సర్వ శత్రు, దృష్టి దోష నివారణ

**23-04-2026,గురువారము**

### శ్రీసుదర్శనేష్టి

ఉ॥ గం.9:00లకు

అందమైన దర్శనానికే "సుదర్శనం" అనిపేరు, మనకు అభీష్టమైన ఫలం ఆ " భగవంతుడే " అని విశ్వసించిన వారికి ఆ విష్ణు మార్గ ప్రదర్శనం చేయించేది ఆ సుదర్శనమే. అందుకే ఆ సుదర్శనాన్ని సర్వతోముఖ రక్షణకు సంకేతంగా శాస్త్రం బోధించింది.
" యజ్ఞ సంరక్షణార్థం హి ఇష్టిం కుర్యాత్ సుదర్శనం " అని పరమాత్మ చెప్పిన విధానమే ఈ సుదర్శనేష్టి దీనిని ఆచరించిన వారి జీవనానికి అద్భుతమైన రక్షణచక్రం లభిస్తుంది. ఈ ఇష్టిని ఆచరించేవారి జీవన యజ్ఞమంతా నిరంతరాయంగా సాగుతుంది. ఈ ఇష్టి ప్రసాదాన్ని స్వీకరిస్తే చాలు! ఆది వ్యాధులన్నీ అంతమౌతాయి. అందుకే ఈ " సుదర్శనేష్టి " ఆచరించుదాం. స్వామి రక్షణలో ఆనందంగా జీవించుదాం.

**ఇష్టి హవనములలో పాల్గొను భక్తులకు ఇష్టిడాలరు, శేషవస్త్రము, మహాకుంభ జలము, నారికేళము, ఇష్టిప్రసాదము ఇవ్వబడును. ప్రతిరోజు యాగశాలలో సామూహిక కుంకుమార్చనలు ఉ॥ గం.9:30 ని॥లకు జరుగును.**

## బ్రహ్మోత్సవములలో కైంకర్య వివరములు

| | |
|---|---|
| 1. బ్రహోత్సవము 5రోజులు మరియు ఇష్టి హవనములు తదియారాధన అన్నికార్యక్రమాలలో అన్వయించుకొనుటకు | 30,116/- |
| 2. బ్రహోత్సవములలోను మరియు ఇష్టి యజ్ఞములలోను అన్వయించుకొనుటకు | 15,116/- |
| 3. బ్రహోత్సవములలో మాత్రము అన్ని కార్యక్రమములలో అన్వయించుటకు | 10,116/- |
| 4. 5 ఇష్టి హవనములలో అన్వయించుటకు | 10,116/- |
| 5. ఒక ఇష్టి హవనములో అన్వయించుటకు | 2,516/- |
| 6. ఒకరోజు ప్రసాద కైంకర్యము | 1,116/- |
| 7. ఒకరోజు అమ్మవార్లకు పుష్పకైంకర్యము | 10,116/- |
| 8. ఒకరోజు యాగశాలలో సామూహిక కుంకుమార్చన | 200/- |

## Details of Rendering Services in Brahmostavams

| | |
|---|---|
| 1. To participate in Istihavanams, tadiyaradhana etc. | 30.116/- |
| in Five Days in Brahmotsavams. | 15.116/- |
| 2. To participate in Istihavanams & Brahmotsavams | 10.116/- |
| 3. To participate in only Brahmotsavams | 10.116/- |
| 4. To Participate in 5 Ishti Havanams | 2.516/- |
| 5. To Participate in One Ishti Havanam | 1.116/- |
| 6. For Oneday Prasada Rendering | 10.116/- |
| 7. For Oneday Flower Rendering | |
| 8. To Participate in Group Kunkumarchana in Yagasala | 200/- |

# వాహనసేవలు



18-04-2026, శనివారము
సా॥ గం.7:00లకు
తిరుచి పల్లకి సేవ



21-04-2026, మంగళవారము
ఉ॥ గం.10:00లకు
హనుమత్ వాహన సేవ



19-04-2026, ఆదివారము
ఉ॥ గం.10:00లకు
శేష వాహన సేవ



21-04-2026, మంగళవారము
సా॥ గం.7:00లకు
గరుడ వాహన సేవ



19-04-2026, ఆదివారము
సా॥ గం.7:00లకు
హంస వాహన సేవ



21-04-2026, మంగళవారము
రా॥ గం.10:00లకు
అశ్వ వాహన సేవ



20-04-2026, సోమవారము
ఉ॥ గం.10:00లకు
సూర్యప్రభ వాహన సేవ



22-04-2026, బుధవారము
ఉ॥ గం.10:00లకు
సింహ వాహన సేవ



20-04-2026, సోమవారము
సా॥ గం.7:00లకు
చంద్ర ప్రభ వాహన సేవ



23-04-2026, గురువారము
ఉ॥ గం.10:00లకు
కల్పవృక్ష వాహన సేవ



20-04-2026, సోమవారము
సా॥ గం.7:00లకు
గజ వాహన సేవ



24-04-2026, శుక్రవారము
సా॥ గం.7:00లకు
చిన్నరథోత్సవం



22-04-2026, బుధవారము
సా॥ గం.7:00లకు
పెద్ద రథోత్సవం

## PARTICIPATE IN BELOW POOJA AND GET BLESSED

| | | | |
|---|---|---|---|
| 18-04-2026 SATURDAY | UTSAVANGA SNAPANAM | 9:00 AM | 251/- |
| | ANKURARPANA | 6:00 PM | |
| | PALLAKI SEVA | 7:00 PM | |
| 19-04-2026 SUNDAY | EVERY DAY SUPRABHATAM | 5:00 AM | |
| | SAHASRANAMARCHANA | 6:00 AM | 201/- |
| | SRI LAKSHMINARAYANESHTI | 9:00 AM | 2516/- |
| | SESHAVAHANA SEVA | 10:00 AM | |
| | DWAJAROHANAM | 10:30 AM | 516/- |
| | HAMSA VAHANA SEVA | 7:00 PM | |
| 20-04-2026 MONDAY | SAHASRA NAMARCHANA | 6:00 AM | 201/- |
| | SRI NRISIMHESHTI | 9:00 AM | 2516/- |
| | ABHISHEKAM(JALADRONOTSAVAM) | 9:30 AM | 516/- |
| | SURYAPRABHA VAHANAM | 10:00 AM | |
| | EDURUKOLU USTAVAM | 7:00 PM | |
| | GAJAVAHANA SEVA, CHANDRAPRABHA VAHANA SEVA | 7:00 PM | |
| 21-04-2026 TUESDAY | SAHASRA PUSHPARCHANA | 6:00 AM | 201/- |
| | SRI HAYAGRIVESHTI | 9:00 AM | 2516/- |
| | ABHISHEKAM (NISHA CHOORNOTSAVAM | 9:30 AM | 251/- |
| | HANUMATHVAHANA SEVT | 10:00 AM | |
| | GARUDAVAHANA SEVA | 7:00 PM | |
| | SRI LAKSHMINARAYANA KALYANAM | 7:30 PM | 501/- |
| | ASHWAVAHANA SEVA (DOOPOTSAVAM) | 10:00 PM | |
| 22-04-2026 WEDNESDAY | SAHASRA PUSHPARCHANA | 6:00 AM | 201/- |
| | SRI VARAHESHTI | 9:00 AM | 2516/- |
| | SIMHA VAHANA SEVA | 10:00 AM | |
| | RATHOSTAVAM | 7:00 PM | |
| | PRANAYA KALAHOTSAVAM | 10:00 PM | |
| 23-04-2026 THURSDAY | SAHASRA PUSHPARCHANA | 6:00 AM | 201/- |
| | SRI SUDARSANESHTI | 9:00 AM | 2516/- |
| | KALPAVRUKSHA VAHANAM | 10:00 AM | |
| | MAHA POORNAHUTHI, | 10:30 AM | |
| | CHURNOTSAVAM, ABHISHEKAM | 11:00 AM | 251/- |
| | SRIPUSHPAYAGAM | 7:00 PM | 351/- |
| | DWADASHARADHANA | 9:00 PM | |
| 24-06-2026 FRIDAY | ASHTOTHRA SHATHA KALASHABHISHEKAM | 7:00 AM | 1116/- |
| | KUMBAPROKSHNA | 11:30 AM | |
| | CHINNA RADHOTSAVAM | 7:00 PM | |

